www.vishalabharati.com
epaper:vishalabharati.com


మంగళవారం, హైదరాబాద్
12 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## సైబరాబాద్ కమిషనరేట్ లో గణేష్ ఉత్సవాలపై సమీక్ష

వినాయక చవితిని పురస్కరించుకొని సైబరాబాద్ కమిషనరేట్ గణేష్ ఉత్సవాలపై సైబరాబాద్ కమిషనరేట్లో సోమవారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర అధ్యక్షతన గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

2



## ఓనం వేడుకల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు నియోజకవర్గంలోని కేరళ సౌహృదకాల వేది అసోసియేషన్ ఆధ్వర్యంలో రామచంద్రాపురంలో ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

4



అర్హు, లైన ప్రతి ఒక్కరికి దశల వారిగా

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

- ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవరసం లేదు
- పైసా ఖర్చు లేకుండా అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇండ్ల కేటాయింపు

5




# అంగన్వాడి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు

## షాద్ నగర్ లో అంగన్వాడీల భారీ ర్యాలీ

**షాద్ నగర్,విశాలభారతి:**

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ , ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్, మినీ టీచర్స్ సోమవారం నుంచి సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా సోమవారం షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలన్నారు.వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని,రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని,ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు. గత నిబంధనల ప్రకారం ఎస్ ఎస్ సి అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని,మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలని,ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ. 1.15 నుండి రూ.5లకు, గర్భిణీ, బాలింతలకు రూ.2.40ల నుండి రూ. 10లకు పెంచాలని,డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలన్నారు.అంగన్వాడీ ఉద్యోగులకు ఆసరా, కళ్యాణలక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలని,పిఆర్సీ ఎరియర్స్ 2021 జూలై, అక్టోబర్, నవంబర్ మూడు నెలలవి వెంటనే చెల్లించాలని,అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని,వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు బుద్ధుల జంగయ్య,అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జయమ్మ, ఊర్మిళ ,జయ గౌడ్ ,నాగజ్యోతి, పద్మ ,పుష్ప ,రత్నమ్మ, ఇందిరా, తులసి ,నిర్మల, మమత, భారతమ్మ చంద్రకళ ,మల్లేశ్వరి ,సంగీత ,శారద, వీణ ,మంజుల, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్‌నవరాత్రులకు.. అన్ని శాఖలు అలర్ట్‌గా ఉండాలి

### రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

**విశాల భారతి, హైదరాబాద్:** వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాచకొండ పోలీసు కమిషనర్ డీఎస్ చౌహాన్ ప్రజలకు సూచించారు. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిర్వహించనున్న గణేశ్ నవరాత్రులు, నిమజ్జనానికి చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల మీద సోమవారం సీపీ

..మిగతా |2| లో





## మన కష్టాలు తీరాలంటే బీజేపీ రావాలి

బీఆర్ఎస్ కు వీఆర్ఎస్ ఇవ్వాలి

- ఐదోరోజు 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమంలో అందెల శ్రీరాములు
- ఆర్కేపురం డివిజన్ హరిపురి కాలనీలో కొనసాగిన పాదయాత్ర

4



# బీసీలకు 60 శాతం టికెట్లు ఇవ్వాలి

**ఆర్ కృష్ణయ్య..**

**ముషీరాబాద్,విశాల భారతి:** రాబోయే ఎన్నికల్లో బీసీ వర్గాలకు అన్ని రాజకీయ పార్టీలు 60శాతం టికెట్లు ఇచ్చి చట్టసభల్లోకి పంపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు గోదా అరుణ్ యాదవ్ జన్మదినం సందర్భంగా సోమవారం హైదరాబాద్ విద్యానగర్ లోని బీసీ భవన్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య శాలువాతో సత్కరించగా.. అరుణ్ యాదవ్.. ఆర్ కృష్ణయ్య ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీసీ వర్గాలకు చెందిన వారు ఎక్కువ శాతం ఉన్నారని, కేవలం ఎన్నికల సమయంలో బీసీలకు ఓట్లు వేయించేందుకు వాడుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లకు వాడుకోవడం కాదు.. సీట్లు కూడా వాడుకునేలా చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు సూచించారు. ఇప్పటి నుంచి దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రచారం చేసి బీసీలను ఒక్కతాటిపై తీసుకురావాలని గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి అరుణ్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నీలా వెంకటేష్,వేముల రామకృష్ణ, రాజ్ కుమార్, సాయి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# గణేశ్‌నవరాత్రులకు.. అన్ని శాఖలు అలర్ట్‌గా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి**

నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ ఆఫీస్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఆఫీసర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ శాఖతోపాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, సమన్వయంతో గణేశ్‌నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

**అన్ని శాఖలు కోఆర్డినేషన్‌తో మెలగాలి**

గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా గణేష్ ఉత్సవాల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల మీద చర్చించడానికి వీలుంటుందని, నిమజ్జనం ప్రశాంతంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్య లేకుండా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. గణేశ విగ్రహ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన సీపీ, పలు చెరువులు, కుంటలు, చిన్న చెరువులు, సరస్సులను నిమజ్జనానికి నోటిఫై చేశామని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వం నోటిఫై చేసి, ఏర్పాటు చేసిన చెరువులు, సరస్సుల్లో మాత్రమే నిమజ్జనానికి భక్తులు రావాలని సీపీ సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని సీపీ ఆదేశించారు.



**జీహెచ్ఎంసీ సౌలత్‌లు పక్కాగా చేయాలి**

నిమజ్జనం సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో ముందుగానే చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్రేన్ ఆగిపోకుండా ఎప్పటికప్పుడు క్రేన్ ఆపరేటర్లు రెడీగా ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను, మంచినీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**విద్యుత్‌శాఖ అధికారులు అలర్ట్‌గా ఉండాలి**

విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. నిమజ్జనానికి చేరుకునే దారుల్లో రోడ్లమీద ఎటువంటి ఆటంకాలు గుంతలు లేకుండా చూడాలని ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే భారీ క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కావాల్సిన అనుమతులు పోలీసుల నుంచి తీసుకోవాలని, జీహెచ్ఎంసీ సూచనలను పాటించాలని, ఉత్సవాలు పూర్తయ్యే వరకు భక్తులు, నిర్వాహకులు భద్రతా చర్యలు పాటించాలని సీపీ పునరుద్ఘాటించారు. గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సహకరించాలని సీపీ కోరారు. ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేశ్ చంద్ర , రాచకొండ ట్రాఫిక్ డీసీపీ-1 అభిషేక్ మహంతి, ఎస్బీ డీసీపీ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కార్మిక సంఘము జిల్లా యూత్ అధ్యక్షులుగా దాసరి విజయ్ ముదిరాజ్

**శామీర్ పేట్,విశాలభారతి:** తెలంగాణ బీసీ కార్మిక సేవ సంఘము జిల్లా యూత్ అధ్యక్షుడుగా తూర్కపల్లి గ్రామానికి చెందిన దాసరి విజయ్ ముదిరాజ్ ను నియామస్తున్నట్లు ఆ సంఘము రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ గౌడ్ తెలిపారు. సోమవారం శామీర్పేట్ మండలకేంద్రంలో నియామక పత్రాన్ని దాసరి విజయ్ ముదిరాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనకు అహర్నిశలు పాటుపడతనని సూచించారు. బీసీ జాబితాలో విద్యావంతులకు మంచి ఉద్యోగాలు అలాగే కార్మికుల కులావృత్తుల అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు. నూతనంగా నియమితులైన దాసరి విజయ్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన ఇట్టి పదవికి న్యాయం చేస్తానని అన్నారు. బీసీ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ గౌడ్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేమురి శివ గౌడ్. దాసరి మహేష్. దాసరి భూపాల్. రుద్రబోయిన అశోక్. యాదగిరి. నిరుగొండ బాలరాజ్. తదితరులు పాల్గొన్నారు

# ఓనం వేడుకల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గంలోని కేరళ సౌహృదకాల వేది అసోసియేషన్ ఆధ్వర్యంలో రామచంద్రాపురంలో ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో జరిగిన ఓనం వేడుకల్లో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓనం పండుగ కేరళ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగలు ఒకటే అన్నారు. పండుగలు కలిసి మెలిసి జీవించడానికి దోహదం చేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ కు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, పీటర్, రవి గౌడ్, మహేష్‌గౌడ్, ప్రెసిడెంట్ వినోద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రవీంద్రన్, జనరల్ సెక్రటరీ వినోయ్ జోసెఫ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# దండు సాయమ్మకు మంత్రి ఆర్థిక సాయం


**మేడ్చల్,విశాలభారతి:** మూడు చింతలపల్లి మండలంలోని జగ్గంగుడా గ్రామంలో నివసించే దండు సాయమ్మ గత కొంతకాలంగా ఆరోగ్యం బాగాలేక మృతి చెందడం జరిగింది. ఈ విషయం సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డికి తెలియడంతో వెంటనే కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి తెలిపారు. దీంతో మంత్రి మల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనిల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్ లో గణేష్ ఉత్సవాలపై సమీక్ష

- **సమీక్షలో పాల్గొన్న గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, బిజెపి నాయకులు.**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వినాయక చవితిని పురస్కరించుకొని సైబరాబాద్ కమిషనరేట్ గణేష్ ఉత్సవాలపై సైబరాబాద్ కమిషనరేట్లో సోమవారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర అధ్యక్షతన గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గచ్చిబౌలిలోని కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు,బిజెపి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు పాటించాలని,వారికి పలు సలహాలు,సూచనలు చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

- ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవరసం లేదు
- పైసా ఖర్చు లేకుండా అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇండ్ల కేటాయింపు
- ప్రతి నెల దశల వారిగా ఇండ్ల కేటాయింపు
- అబ్బురపరిచే ఆత్మ గౌరవ సౌధం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి విశాల భారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లో బాగంగా మొదటి విడత డ్రా లో చందానగర్ డివిజన్ పరిధిలోని పోగుల ఆగయ్య నగర్ కి చెందిన లీలా కి డ్రాలో డబుల్ బెడ్ రూమ్ వరించింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నివాసంలో ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలవతో సత్కరించి, అభినదించిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా లబ్దిదారురాలు లీలా మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని,మా లాంటి పేదలకు దైవంతో సమానమని,ఇల్లు లేని నా లాంటి నిరుపేదరాలికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత కేసీఆర్ అని, వారికి మేము జీవతాంతం ఋణాపడి ఉంటామన్నారు. ఈ రోజు చాలా సంతోషమైన రోజని,కేసీఆర్,మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే గాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి,హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ విప్,గాంధీ మాట్లాడుతూ మొదటి దశలో 11,700 వేల ఇండ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించామని,ఈనెల 21న రెండవ దశలో దాదాపు మరో 13,300 ఇండ్లను మరోసారి అందించనున్నమని చెప్పారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన లబ్దిదారులకు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు.ఈ నెల 15 న రెండవ దశ ఇండ్ల కేటాయింపు డ్రా ను నిర్వహించి 21న ఇండ్లను కేటాయిస్తామన్నారు. నిష్పక్షపాతంగా ,పారదర్శకంగా, పార్టీలకతీతంగా కేటాయింపు ఉంటాయని,ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని,డబుల్ బెడ్ రూం లు,గృహ లక్ష్మీ,చేతి వృత్తులకు,మైనారిటీ లకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.పేదలు ఎవరు అధైర్య పడవద్దని, ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్ల కేటాయింపులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి,ప్రసాద్,జనార్దన్, బాబు మోహన్ మల్లేష్,శ్రావణి రెడ్డి,నవాజ్,కుమార్, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.




## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన ఉదయనిది స్టాలిన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మేకల సారంగపాణి**

**సీతాఫల్మండి,విశాలభారతి:** సనాతన ధర్మాన్ని కరోనా, మలేరియా వైరస్ తో పోల్చి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన ఉదయనిది స్టాలిన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బిజేపి మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. ఆయనను మంత్రి వర్గం నుంచి వెంటనే తొలగించాలని కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో సోమవారం చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద ఉదయనిది అనుచిత వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరై మాట్లాడారు. హిందూ ధర్మం జోలికి వస్తే సహించేది లేదని తక్షణమే ఉదయనిది స్టాలిన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.
సనాతన హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. హిందూ ధర్మం భవిష్యత్తు తరాలకు మార్గదర్శమని ఆయన పేర్కొన్నారు. కొంతమంది సనాతన ధర్మాన్ని కించపరచడం వారి అజ్ఞానానికి నిదర్శనమని, ప్రపంచ హిందువులందరూ ఉదయనిది స్టాలిన్ కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అతనిపై వెంటనే అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకొని మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచామళ్ళ కృష్ణమూర్తి, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, ఆదం విజయకుమార్, సతీష్ గౌడ్, ప్రభు గుప్తా, కనకట్ల హరి, ప్రకాష్ గౌడ్, మల్లికంటి వీరన్న,కన్నాభిరామ్, వేణు యాదవ్, పోచయ్య, శారద ,శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి సి.ఐ నీ సన్మానించిన కార్పొరేటర్


మేడిపల్లి,విశాలభారతి:మేడిపల్లి సిఐగా బాధ్యతలు చేపట్టిన పి.సైదులునీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి.ఐని శాలువాతోసత్కరించి,పులమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌళిక సదుపాయాల పరిశీలన

**మేడిపల్లి,విశాలభారతి**: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అవసరమైన మౌళిక సదుపాయల కల్పన పై మేయర్ జక్క వెంకట్ రెడ్డి. కమీషనర్ ఇస్లావత్ నమ్మ, ఎం ఆర్ వో హసీన, ఆర్& బి ఏ ఈ గోపి కృష్ణ, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ & ఎస్ బి జి ఎం శ్రీనివాస్ రెడ్డి. కలిసి పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సొంటింటి కలను నిజం చేయాలనే సంకల్పంతో నగర పరిధిలో నిర్మాణం పూర్తి చేసుకొని ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటికే లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన నేపథ్యంలో లబ్ధిదారులు గృహ ప్రవేషాలు చేపడుతున్నందున ప్రతి ఇంటికి తప్పనిసరిగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. గృహాలకు అవసరమైన విద్యుత్ సరఫరా కొరకు నూతన ట్రాన్సఫారం ఏర్పాటు చేయవలసిందిగా విద్యుత్ అధికారులకు సూచించారు. క్రమం తప్పకుండ ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా అందించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టవలసింది గా హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులకు కోరారు. నిత్యం ఇక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య నిర్వహాణకు అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టవలసిందిగా శానిటేషన్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్& ఎస్ బి డీజీఎం నిర్మల, మేనేజర్ రమ్య,ఎలక్ట్రికల్ ఏ ఈ శ్యామ్ సుందర్ రెడ్డి, ఏ ఈ బిక్షపతి, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో ఆస్తి పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లించడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. రేపటి నుండి ప్రతిరోజు ఉ.8 నుండి సా.6 వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటారని ఆస్తి పన్ను చెల్లింపులలో ఎలాంటి సందేహాలున్న.04027215959 కు కాల్ చేయాలని బిల్ కలెక్టర్ బి . చంద్రశేఖర్ తెలిపారు.



## అంగన్ వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**మేడ్చల్ ,విశాలభారతి:** శామీర్ పేట్ మండలంలోని తహసిల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం ఎదుట అంగన్ వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలనీ మాపై అధిక పని భారం మోపి ఎంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ అన్నారు. ఇప్పటికైనా అంగన్ వాడీ టీచర్ల కు పని భారం తగ్గించి అంగన్ వాడీ టీచర్ల కు పర్మనెంట్ చేసి తమకు ఒక గుర్తింపు ఇవ్వాలని కోరారు. అప్పటివరకు ఈ సమ్మెను ఆపే ప్రసక్తే లేదనీ టీచర్లందరూ అప్పటివరకు ఈ నిరసనను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లందరూ పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
మంగళవారం, 12 సెప్టెంబర్ 2023
హైదరాబాద్





# పోచమ్మ తల్లికి నీలం మధు పూజలు

- **రుద్రారం, వీరారెడ్డి పల్లిలో ఘనంగా బోనాలు**
- **'నీలం' కు తిలకం దిద్ది, హారతి పట్టిన మహిళలు**
- **వైభవంగా తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపు**





**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు మండలం రుద్రారం, గుమ్మడిదల మండలం వీరారెడ్డి పల్లిలో శ్రావణమాసం పురస్కరించు కొని పోచమ్మ తల్లి బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయా ప్రాంతా ల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో 'ఎన్ఎంఆర్' యువ సేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో జరిగిన పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి హాజరైన నీలం మధుకు యువకులు ఘన స్వాగతం పలికారు. శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో, రవికాంత్ మిత్రబృందం నిర్వహించిన పలారం బండి, మన్నే బిక్షపతి గారి తొట్టెల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మన్నే ప్రభు, వంశీ, అల్లురి ప్రభు, మహేష్, ప్రశాంత్, గణేష్, నరేష్, సతీష్, నాగరాజు, వెంకట్, సాయి రామ్, పాండు, రమేష్, ఎన్ఎంఆర్ యువ సేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**వీరారెడ్డి పల్లిలో వైభవంగా బోనాలు..**

**- నీలం మధుకు హారతి పట్టిన మహిళలు**

గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ తల్లికి బోనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నీలం మధు ముదిరాజ్ కు మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. నీలం మధుకు మహిళలు తిలకం దిద్ది, హారతి పట్టి స్వాగతించారు. నీలం మధు ముదిరాజ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనకరాజు, యాదగిరి, అశోక్, అర్జున్, సందీప్, సంతోష్, శేఖర్, గణేష్, కృష్ణ, వెంకట్, అరుణ్, ప్రశాంత్, శివ, శ్రీకాంత్, భాస్కర్, బాలకృష్ణ, గారెల మల్లేష్, గోపాల్, వీరేష్, వెంకటేశ్, శంకర్, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సుదర్శన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి విశాల భారతి :**చందానగర్ డివిజన్ పరిధిలోని పిజేఆర్ స్టేడియం వద్ద బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిటీ వెంకట్రావు ఆద్వర్యంలో ఆయన నివాసంలో జరిగిన సుదర్శన హోమం మహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్ , నరేందర్ బల్లా, భాస్కర్ ,హరి పాల్గొన్నారు.

# రెజ్లింగ్ పోటీల్లో సత్తా చాటిన మహాదేవ్ గౌడ్

**జూనియర్ నేషనల్ రెజ్లింగ్ పోటీలో సిల్వర్ మెడల్**




**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే టీ.నందీశ్వర్ గౌడ్ పెద్ద కుమారుడు అభిషేక్‌గౌడ్ కొడుకు మహదేవ్ గౌడ్ రెజ్లింగ్ పోటీల్లో సత్తా చాటారు. హర్యానాలో ఈ నెల 8 నుంచి 11 వరకు జరిగిన సబ్ జూనియర్ నేషనల్ రెజ్లింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. హర్యానా ఎంపీ భూషణ్ శరణ్‌సింగ్ చేతుల మీదుగా మహదేవగౌడ్, గ్రాప్లింగ్ కమిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ దీపక్ కపూర్ సోమవారం రజత పతకం అందుకున్నాడు. ఈ సందర్భంగా నందీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తన మనవడు రెజ్లింగ్ లో సిల్వర్ మెడల్ సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మరిన్ని విజయాలు సాధించి పటాన్ చెరు నియోజకవర్గానికి, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.





# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి

- **కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలి**
- **ఈఎస్ఐ,పిఎఫ్ లతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ టీచర్,హెల్పర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు,ఎఐటియుసి,ల ఆధ్వర్యంలో తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల కార్యాలయం ఆవరణంలో అంగన్వాడీలు బైటాయించి ఆందోళన చేపట్టారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.ఈ మేరకు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలుగా పనిచేస్తున్న వారిలో బడుగు,బలహీన వర్గాలకు చెందినవారే ఎక్కువమంది ఉన్నారని,ఏళ్ల తరబడి ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారని అయినా వీరికి కనీస వేతనం ,పెన్షన్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కల్పించలేదని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్స్ గా మార్చారని,కానీ టీచర్లతో సమానంగా వేతనాలు,ఇతర సౌకర్యాలు మాత్రం ప్రభుత్వం ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విఆర్వి, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినట్లే తమను కూడా పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కొంగరి కృష్ణ,సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ, ఏఐటీయూసీ కార్యదర్శి చందు యాదవ్,నాగరాణి, సుజాత, జ్యోతి,స్రవంతి,సంధ్యా, ఫర్జానా,సువర్ణ,తదితరులు పాల్గొన్నారు.



# మన కష్టాలు తీరాలంటే బీజేపీ రావాలి

- **బీఆర్ఎస్ కు వీఆర్ఎస్ ఇవ్వాలి**
- **ఐదోరోజు 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమంలో అందెల శ్రీరాములు**
- **ఆర్కేపురం డివిజన్ హరిపురి కాలనీలో కొనసాగిన పాదయాత్ర**

మహేశ్వరం, విశాల భారతి: గడప గడపకు బీజేపీ కార్యక్రమం ఆర్కేపురం డివిజన్ లో కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. కాలనీల్లో సమస్యలు తెలుసుకుంటూ.. ఇంటింటికీ శ్రీరాములన్న వెళ్లి ఆడపడుచులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు చేస్తున్న అభివృద్ధి శకాన్ని వివరించారు. ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని అందెల శ్రీరాములు కోరారు. మరోసారి సీఎం కేసిఆర్ మాటలు, మంత్రి సబిత హామీలు నమ్మి ఓటు వేస్తే ఒక్క రేషన్ కార్డ్, ఫించన్లు రావని హెచ్చరించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు అందెల శ్రీరాములు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షులు ముంతా రాములు, సిద్ధూ ముదిరాజ్ సహా బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.



# రుద్రారంలో ఘనంగా బోనాల వేడుకలు

**హాజరైన కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో శ్రావణమాసం బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాలకు హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్ కు గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. పూజల అనంతరం ఆయన తొట్టెలు, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హరి ప్రసాద్ రెడ్డి, నందీశ్వర్, లక్ష్మారెడ్డి, గ్రామ అధ్యక్షుడు ప్రభు, వైస్ ప్రెసిడెంట్ మురళి గౌడ్, వెంకన్న, సంపత్, కృష్ణ, ప్రశాంత్ రెడ్డి, నారాయణ, సమీర్, శ్రీకాంత్ రెడ్డి నాగరాజు గౌడ్, రుకామారెడ్డి, మల్లేష్, టిల్లు, సాయికిరణ్, శశివర్ధన్, వినోద్, సాయి, శివకృష్ణ, హేమంత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





# జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎనగండ్ల నరేందర్

**నరేందర్ ను సన్మానించిన ఎంపీపీ రవీందర్ గౌడ్**

**జిన్నారం, విశాల భారతి:** జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎనగండ్ల నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నాడు ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ మరియు వివిధ నాయకులు కార్యకర్తల సమక్షంలో నరేందర్ ను ఎన్నుకున్నారు. ఎన్ని గంటల నరేందర్ ను ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తదితరులు ఘనంగా సన్మానించారు. నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనను నమ్మి అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని యువతను ఆకర్షించి పార్టీ కార్యకలాపాలలో పాల్గొన్న విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పలువురు నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నల్తూరులో అంగరంగ వైభవంగా

# రేణుక ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

- **నూతన దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ**
- **దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు(జిన్నారం)విశాలభారతి :** జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయాల విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు గ్రామ కూడలి నుండి ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గంలో సర్వ మతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ, అన్ని మతాల ప్రార్థనా స్థలాల నిర్మాణాలకు సొంత నిధులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ జనార్ధన్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

- **షాద్ నగర్ ఏసిపి రంగస్వామి వెల్లడి.**
- **షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండపాల నిర్వాహకులతో సమావేశం**

**షాద్ నగర్ ,విశాలభారతి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి అని, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని }షాద్ నగర్ ఏసిపి రంగస్వామి సూచించారు. సోమవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండపాల కమిటీల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం స్థానిక సీఐ ప్రతాప్ లింగం అధ్యక్షతన జరిగింది. ఫరూక్ నగర్, షాద్ నగర్ ప్రాంతాల్లో మొత్తం 300కు పైగా మండపాలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.ఫరూక్ నగర్ మండల పరిధిలో గణేష్ విగ్రహాలు పెట్టే నిర్వాహకులతో ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ.. గణేష్ మండపం ఏర్పాటు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. గణేష్ విగ్రహం పెట్టిన తరువాత ఇట్టి నిర్వహణ చూసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సూచన సలహాలు చేశారు. గణేష్ విగ్రహం పెట్టేటప్పుడు పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అనుమతులు తీసుకోవాలన్నారు.అదేవిధంగా తగిన జాగ్రత్తలు తీసుకోమ్మని కోరారు. భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, అందరూ కలిసిమెలిసి ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని సూచించారు.

# ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** ఆదివారం నాడు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో బి.ఆర్.టి.యు రాష్ట్ర నాయకులు వి, వరప్రసాద్ రెడ్డి పాల్గొని స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, గండ్ర గౌతం, మహేష్ యాదవ్, వాసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


## బీసీ కులాలకు కావాల్సింది తాయిలాలు కాదు

# రాజ్యాధికారం- బీసీల ఐక్యవేదిక



**శేరిలింగంపల్లి విశాల భారతి:** బీసీ కులాలకు కావాల్సింది తాయిలాలు కాదు రాజ్యాధికారమని బిసి సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం బీసీల ఐక్యవేదిక సమావేశం కొండాపూర్ లోని ఒంగురు శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో నిర్వహించారు.భేరి రామచంద ర్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీల ఐక్యత, బీసీ భవిష్య ప్రణాళికపై హాజరైన బీసీలు నాయకులు సమావే శంలో బిసిల అభివృద్ధి, సంక్షేమ ఫలాలు,రాజ్యాధి కార సాధించే దిశగా వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచందర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బీసీలు ఉద్యమం చేయవలసిన సమయం ఆసన్నమైందని, అందుకు 15 మంది ముఖ్య కార్యకర్తలతో ఒక కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు..ప్రణాళిక బద్ధంగా అధికారమే అంతిమ లక్ష్యంమని తెలిపారు.54 శాతం ఉన్న బీసీల కొరకు ఐక్యవేదిక బలోపేతం చేసి ముందుకు పోదామని స్పష్టం చేశారు. మన బీసీలు పార్టీలో ఉన్నా బీసీ సమాజానికి సేవ చేయాలని,కమిటీ సభ్యులు వచ్చే సమావేశంలో అందరూ బీసీలను ఏకం చేసి మన సంఘంలో చర్చిస్తూ ముందుకు తీసుకొని రావాలని పిలుపునిచ్చారు

ఎన్నికల కంటే ముందు భారీ ఎత్తున పదివేల బీసీ జనంతో సమావేశం ఏర్పాటు చేద్దామని వి ద్యా,వైద్యం విషయంలో మన బీసీలకు తోడ్పాటు అందించి మనమందరం ఆదర్శంగా ఉందామని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. పోలీస్ స్టేషన్ లలో కానీ ప్రభుత్వ కార్యాలయాల్లో బీసీలకు సహాయం చేద్దామని కోరారు.ఈ కార్యక్రమంలో రా మకృష్ణ గౌడ్,నర్సింలు ముదిరాజ్,శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేష్,మల్లేష్ యాదవ్,మియాపూర్ నరసింహ ముదిరాజ్,కుమార్ యాదవ్,మహిళా అధ్యక్షురాలు సరోజినమ్మ కార్యదర్శి వెంకటమ్మ, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న,గౌస్, వెంకట్ , అరవింద్,కెవిఆర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జీవన జ్యోతిర్లింగ ఆలయ నిర్మాణ భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**జిన్నారం, విశాల భారతి:** జిన్నారం మండల కేంద్రంలోని పురాతనమైన జీవన జ్యోతిర్లింగ ఆలయ నిర్మాణానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జిన్నారం ఎంపిటిసి వెంకటేశం గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిన్నారం గ్రామం ఎంత అభివృద్ధి చెందుతూ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని దేవాలయాలకు భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషకరమని, యువకులు చెడుదారి పట్టకుండా ఆధ్యాత్మిక చింతన వైపు రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహ కారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం ఉపసర్పంచ్ సంజీవ, ఓట్ల సర్పంచ్ ఆంజనేయులు, చెట్ల పోతారం ఉపసర్పం చ్ వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు మేదరి శంక రయ్య, వడ్ల ఆనంద చారి, గురుమూర్తి రామ్మూర్తి, రాజు గౌడ్, బుక్క శ్రీకాంత్, బిజెపి నాయకులు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

- **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**
- **కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు**



**పటాన్ చెరు(అమీన్ పూర్)విశాలభారతి:** కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి అనేక సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నారని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. సోమవారం అమీన్ పూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. అమీన్ పూర్ మున్సిపా లిటీతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రా మాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన తొమ్మిది లక్షల రూపాయల విలువైన చెక్కులను ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ దేవానందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# డీటీసీవో పై చర్యలు తీసుకోండి

### హెల్త్‌డైరెక్టర్, కలెక్టర్‌కు టీఎన్జీవోస్ నేతల ఫిర్యాదు

**విశాల భారతి, హైదరాబాద్ :** టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా.సయ్యద్ మజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం స్టేట్ హెల్త్‌డైరెక్టర్ డాక్టర్ గడాల శ్రీనివాసరావు, హైదరాబాద్‌కలె క్టర్ అనుదీప్ దరిశెట్టి జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కే.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, నరేష్ కుమార్, బొల్లిగిద్ద శంకర్, ముఖీం ఖురేషి, టీబి కంట్రోల్ యూనిట్ అధ్యక్షుడు లతీఫ్‌ఉద్దీ న్ ఇతర ఉద్యోగులతో కలిసి హైదరాబాద్ జిల్లా డీటీసీవో డాక్టర్‌కల్పనా కాంటే మీద కంప్లైంట్ ఇచ్చారు. ఆమె ప్రవర్తన వల్ల తోటి ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో పనిచేస్తున్నారని, వెంటనే ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికీ రెండు సార్లు ఆమెపై చర్యలు చేపట్టినా ప్రవర్తనలో మార్పు లేదని, అర్హత లేని పోస్టులో పనిచేస్తున్న డా.కల్పన కాంటే తక్షణమే తీసే యాలని అభ్యర్థించారు. కలెక్టర్ , హెల్త్‌డైరెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ గారు మాట్లాడుతూ అధికారు లు ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉండాలని లేని పక్షంలో డాక్టర్ కల్పన కాటేని తక్షణమే తొలగించాలని వచ్చే గురువారం నుంచి లంచ్ అవర్ ప్రదర్శన చేపట్టాలని తెలియజేశారు.



## రాజకీయ పార్టీలు బడుగులకు

# నాయకత్వం అప్పజెప్పాలి

### రాజ్యాధికార సాధన కోసం జెఏసి ఆధ్వర్యంలో ధర్నా

**షాద్ నగర్, విశాలభారతి:** ఏడు శాతం లేని అగ్రకులాల వారు ఏడు పార్టీలకు నాయక త్వం వహిస్తున్నారని, ఆయా పార్టీలన్నీ 93 శాతం జనాభా ఉన్న బిసి ఎస్సీ ఎస్టీల చేతిలో పెట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణ కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు బడుగు బలహీనవర్గాల ప్రజల్ని ఓటు బ్యాంకుగా వాడుకోవడం అలవాటుగా మారిందన్నారు. మందు,బిర్యానీ లు పంచి పెట్టడం, బహిరంగ సభలకు పశువుల్లాగా లారీ లల్లో తీసుకెళ్లడం, రోడ్లపై ధర్నాలు చేయించడం, కొట్లాటల్లోకి ఉసిగొల్పడం వంటివి చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు పార్టీ లో నాయకత్వం ఇవ్వకుండా బానిస లుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా ఈ ధర్నా కార్యక్రమం చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు బిక్షపతి, రాకేష్, నర్సింహా, ముదిరాజ్, గౌడ కులసంఘం నాయకులు మద్దూరి అశోక్ గౌడ్, అంచే రాములు ముదిరాజ్, మంగ మధు ముదిరాజ్, నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, బిరమోని సతీష్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, జగన్ గౌడ్, మైనార్టీ నాయకులు పాష మరియు డి ఎస్ పి జిల్లా ప్రచార కమిటీ నాయకులు స్టాలిన్ రవీంద్ర, రమేశ్, రవీందర్, పెంటయ్య, శ్రీను, గిరీ, ప్రశాంత్, చెన్నయ్య, శివ, శ్రీశైలం వివిధ మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
07
మంగళవారం, 12 సెప్టెంబర్ 2023
హైదరాబాద్





# ఎమ్మెల్యే 'జీఎంఆర్' ఆధ్వర్యంలో.. ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

- **ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**
- **విద్యారంగంలో విప్లవాత్మక ప్రగతి**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సోమవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగానికి అత్యధిక నిధులు కేటాయించారని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా మన ఊరు మనబడి కార్యక్రమం ప్రారంభించి, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. అనంతరం పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఎంఈఓలు రాథోడ్, జెమిని కుమారి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, గోవింద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**హోప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ అభినందనియం ప్రభుత్వ విప్,గాంధీ**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** మట్టి వినాయకులను పూజిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదామనివి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయకుల ప్రతిమలను సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాంప్ కార్యలయంలో ప్రారంభించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని,హోప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలు పంపీణీ చేయడం చాలా అభినందనీయమని,గత 8 సంవత్సారాలుగా హోప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయకుల పంపీణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినదించారు. మట్టి వినాయకులను పూజించి,పర్యావరణాన్ని కాపాడుకుందామని, చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను, స్వగృహం ప్రాంగణంలోనే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరారు.పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఈ సంవత్సరం 5 వేల మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి, ప్రసాద్,జనార్ధన్,బాబు మోహన్ మల్లేష్, శ్రావణి రెడ్డి, నవాజ్,కుమార్,శంకర్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిధులను ప్రజా సంక్షేమానికే ఉపయోగిస్తాం..

**ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్..**

**లిబర్టీ,విశాల భారతి**:అవినీతికి తావులేకుండా పౌరులకు ఉచిత విద్య, విద్యుత్, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వ నిధులను ఉపయోగిస్తామని హామీ ఇస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఖాతా తెరుస్తామని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సుధాకర్ సమక్షంలో సినీనటి హేమ జిల్లోజు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆప్ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రూపొందించడానికి సెప్టెంబర్ 24 న హైదరాబాద్ లో ఆప్ వాలంటీర్ ల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్ లు, జిల్లా ఇంచార్జి లు, మండల కన్వీనర్ లు పాల్గొంటారని పేర్కొన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ ప్రజా వ్యతరేక విధానాలు, వారి అవినీతి పాలనా, నిరుద్యోగం, ఇంధన ధరలు పెరగడం, వివిధ ఆహార పదార్థాలపై జీఎస్టీ విధించడం వంటి మౌలిక సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఆప్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎండి. మజీద్,డాక్టర్ పాండురంగయ్య, దర్శనం రమేష్, అధికార ప్రతినిధి ప్రవీణ్ యాదవ్, నేతలు సలావుద్దీన్, ఫైజల్ తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తాం

**కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా లక్ష్యంగా పనిచేస్తున్నామని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీలో చేపడుతున్నటువంటి స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి సోమవారం పాదయాత్ర చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,స్ట్రామ్ వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేసారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్,డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,కాలనీ వాసులు వివేక్,ప్రసాద్,విట్టల్,పీవీ రావు,వర్మ,శ్రీనివాస్, కృష్ణన్, మునికృష్ణ, ఆంజనేయులు,అర్ ఎస్ రెడ్డి, ఈశ్వర ప్రసాద్, సతీష్,శ్రీకాంత్,రవి,నాగేశ్వర్ రావు, సైదేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# సందయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

- **నేత్రదానం,విద్యాదానం, అన్నదానం,రక్తదానం లాంటివి ప్రతి మనిషి ఆచరించాలని సూచించిన ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్**
- **నిత్యం నియోజకవర్గంలో ఏదో ఒకచోట ట్రస్టు సేవలు కొనసాగుతుంటాయి అందరూ సద్వినియోపరుచుకోవాలి ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి విశాల భారతి** : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్విని చేసుకోవాలని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే మరబోయిన బిక్షపతి యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని గోపి నగర్, బాపూనగర్,నెహ్రూ నగర్,బస్తీ వాసుల సౌలభ్యం కోసం పోచమ్మ టెంపుల్ వద్ద సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్, సెక్రటరీ రవి కుమార్ యాదవ్ లు ప్రారంభించారు.ఈ కంటి పరీక్షల శిబిరంలో దాదాపు 500 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి తన స్థాయికి తగ్గట్టుగా ఏదో ఒక సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ఇతరులకు ఉపయోగపడే నేత్రదానం లాంటి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు.అంధకారంలో ఉన బ్రతుకులకు కొత్త వెలుగులు నింపాలని బిక్షపతి యాదవ్ సూచించారు. అందులో భాగంగానే మా ట్రస్టు ద్వారా నేత్రానికి సంబంధించిన అద్దాలను పంపిణీ చేసి కంటికి సురక్షితంగా కాపాడుకోవాలని డాక్టర్లచే సూచించారు. కార్యక్రమంలో ఎల్లేష్, చంద్రమోహన్, సూరి, ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి ఝాన్సీ, నరసింహా, వినయ్, అశోక్, హరీష్, సుశీల లక్ష్మి పాల్గొన్నారు